
హైదరాబాద్ వార్త



## ఫిల్మ్‌నగర్‌లో అగ్నిప్రమాదం




హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : ఫిల్మ్‌నగర్‌లో అగ్ని ప్రమాదం జరిగింది. ఫుట్‌పాత్‌పై ఉన్న దుకాణాల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాట్ సర్క్యూట్ కారణంగా ఒక షాపులో మంటలు ఎగసిపడగా..ఆ తర్వాత పక్కనే ఉన్న దుకాణాలకు మంటలు వ్యాపించాయి. కాగా..ఈ ప్రమాదంపై స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కాగా.. మొదట మంటలు ఓ గ్యాస్ వెల్డింగ్ షాపు నుంచి వచ్చినట్లు అనుమానిస్తున్నారు.

3లో

## ప్రాణం తీసిన దంత వైద్యం!

### వైద్యుడి నిర్లక్ష్యమే ప్రాణం తీసింది: కుటుంబీకులు



మృతుడు లక్ష్మీనారాయణ

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : నగరంలో పంటి చికిత్సకు వెళ్లి ఓ వ్యక్తి బలయ్యాడు. చికిత్స కోసం వెళ్లిన యువకుడు అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వింజం లక్ష్మీనారాయణ(28) అనే యువకుడు జూబ్లీహిల్స్ రోడ్ నెం.37లోని ఓ డెంటల్ క్లినిక్‌లో దంత చికిత్స పొందుతూ మరణించారు. అయితే.. దంత వైద్యుడి నిర్లక్ష్యం కారణంగా మృతి చెందాడని కుటుంబీ కులు ఆరోపిస్తున్నారు. అనస్థీషియా ఎక్కువ మోతాదులో ఇవ్వడమే లక్ష్మీనారాయణ మరణానికి కారణమైందని అంటున్నారు. లక్ష్మీనారాయణ స్మైల్-డిజైనింగ్ అనే ప్రక్రియ కోసం ఈ క్లినిక్‌కు వెళ్లాడు. అయితే చికిత్స సమయంలో అతనికి అనస్థీషియా ఇచ్చారు. దీంతో అతను స్పృహ కోల్పోగా.. బాధితుడిని వెంటనే అపోలో ఆసుపత్రిలో తరలించారు. అయితే బాధితుడిని పరిశీలించిన వైద్యులు మరణించినట్లు తెలిపారు. దీంతో తన కుమారుడి మృతికి దంత వైద్యుడే కారణమంటూ బాధితుడి తండ్రి వింజం రాములు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అధికంగా అనస్థీషియా ఇవ్వడంతోనే తన కొడుకు మరణించాడని ఫిర్యాదులో తెలిపారు. దంత వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని తండ్రి రాములు పోలీసులను కోరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## నగరం బస్సులు మేడారానికి..

**ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతర**

**నగర పరిధిలోని 2,850 బస్సుల్లో 2వేలు మేడారంకు కేటాయింపు**

**నగరంలో అందుబాటులో ఉండే బస్సులు 850 మాత్రమే**






నగరంలో తరుచూ మీరు బస్సుల్లో ప్రయాణిస్తుంటారా? లేదా ఈ నెల 24వ తేదీ వరకు బస్సుల్లో తిరిగే పనులు ఉన్నాయా? అయితే ఇది మీ కోసమే! మేడారం జాతర పూర్తయ్యే వరకు కొన్ని పనులు వాయిదా వేసుకోవాల్సిందే. ఈ నెల 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు మేడారం జాతీయ సందర్భంగా నగరానికి చెందిన పలు ఆర్టీసి బస్సులను మేడారంకు కేటాయించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2850 బస్సులు తిరుగుతున్నాయి. అయితే ఇందులో 2వేల బస్సులను మంగళవారం నుంచి మేడారం జాతరకు కేటాయించారు. ఇప్పటికే కొన్ని బస్సులను కేటాయించగా..మరికొన్నింటిని జాతర సమయంలో కేటాయిస్తున్నారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: నగరం నుంచి మేడారంకు కేటాయించే 2000 బస్సుల్లో 250 హైదరాబాద్ నగరం నుంచి మేడారం జాతరకు వెళ్లనుండగా..మిగతావి ఇతర ప్రాంతాల నుంచి వెళతాయి. దీంతో 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నగరంలో **మిగతా సిటీ 3వ పేజీలో**

## గొంతు నులిమి.. రాయితో కొట్టి చంపాడు

### జూబ్లీహిల్స్ బాలుడి హత్య కేసును ఛేదించిన పోలీసులు

**జూబ్లీహిల్స్‌లోని దుర్గాభవానీనగర్ ప్రాంతంలో బాలుడి హత్య కేసును పోలీసులు ఛేదించారు. బాలుడు కనిపించకుండా పోయిన సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ఓ వృద్ధుడిపై స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక వృద్ధుడితో కలిసి బాలుడు వెళ్లినట్లు సీసీటీవీలతో రికార్డైంది. బాలుడి అంత్యక్రియల అనంతరం నిందితుడు ఆ ప్రాంతానికి తిరిగి రావడంతో పోలీసులు అరెస్టు చేశారు. బాలుడిని తానే హత్య చేసినట్లు వృద్ధుడు అంగీకరించడంతో వారు షాక్‌కు గురయ్యారు. బాలుడిపై అత్యాచారం చేసి, ఎదురు తిరిగితే చంపేశానని ఒప్పుకున్నాడు.**



మృతిచెందిన బాలుడు పండు (పాతచిత్రం)

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : దుర్గాభవానీనగర్‌లో గత బుధవారం నాలాలో బాలుడు శవమై కనిపించడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బాలుడి కేసులో కొత్త కోణం వెలుగు చూసింది. 5వ రోడ్డులోని దుర్గాభవానీనగర్ బస్తీలో నివాసముంటున్న ముదావత్ రమేష్, కవిత దంపతుల రెండో కుమారుడు కార్తీక్ అలియాస్ పండు (10) గత మంగళవారం రాత్రి అదృశ్యమయ్యాడు. బుధవారం ఉదయం స్థానికులు వెతకగా పార్కులోని డ్రైనేజీలో శవమై కనిపించారు. బాలుడిని ఎవరో హత్య చేశారని తల్లి ఆరోపించింది. ఇదే బస్తీకి చెందిన మన్యం నాయక్ (42) గత కొంతకాలంగా కనిపించకుండా పోయారు. 15 రోజుల క్రితం బస్తీకి బాలుడిని కలిశాడు. అయితే గతంలో బాలుడి కుటుంబంతో గొడవలు జరిగినట్లు గుర్తించారు. బాలుడు మృతి చెందినప్పటి నుంచి ఫోన్‌లో కూడా నాయక్ అందుబాటులో లేకపోవడంతో అనుమానం వచ్చింది. మద్యం మత్తులో ఉన్న నిందితుడు గత మంగళవారం రాత్రి పార్కులో ఆడుకుంటున్న బాలుడిని తనతో పాటు తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించాడు. బాలుడు ఎదురు తిరగడంతో గొంతు నులిమి రాయితో తలపై కొట్టి హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని డ్రైనేజీలో పడేసి అక్కడి ఉంచి పరారయ్యాడు.

నిందితుడి కుమారుడి ద్వారా పోలీసులు నేరం వివరాలు రాబట్టారు. పరారీలో ఉన్న నాయక్‌ను అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు విషయం బయటపడినట్లు సమాచారం. చిన్నారులపై అత్యాచారం చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పరస్పర వాక్బాణాలు

**జిహెచ్ఎంసిలో అభివృద్ధి ఆగింది : బిఆర్ఎస్**

**ఈ పరిస్థితికి మీరే కారణం: కాంగ్రెస్**

**జిహెచ్ంఎసి కౌన్సిల్ సమావేశంలో రసాభాస**

**అధికారులపై కార్పొరేటర్లు అగ్రహం**





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం వాడీవేడీగా కొనసాగింది. అన్నిపార్టీల కార్పొరేటర్లు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తమ డివిజన్లలోని సమస్యలను మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చుని సంతకాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు పర్యవేక్షించాలని సభ్యులు మండిపడ్డారు. వీధి దీపాల విషయంలో యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. అలాగే తనకు సమాచారం ఇవ్వకుండా జోనల్ స్థాయిలో అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారని జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మీ అభ్యంతరం వ్యక్తం చేశారు. జిహెచ్ఎంసిలో డిప్యూటేషన్‌పై ఏళ్లతరబడి ఇక్కడే తిష్టవేసుకుని కూర్చుంటున్నారని బిజెపి కార్పొరేటర్ శ్రావణ్ విమర్శించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల డిప్యూటేషన్లపై స్పందించిన కమిషనర్ రోనాల్డ్‌రాస్ 312మంది అధికారులు డిప్యూటేషన్‌పై ఉన్నారని 45 మంది రిటైర్డ్ అధికారులు ఉన్నారని వివరించారు. వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2024-25 ఆర్థిక సంవత్స రానికి సంబంధించిన బడ్జెట్ ప్రవేశపెట్టారు.




హైదరాబాద్, ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావవేశంలో బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారిపోయింది. గ్రేటర్ హైదరాబాద్ సమస్యలపై బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు మాటాల తూటాలు పేలాయి. హైదరాబాద్‌లో సమస్యలపై పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏకరువు పెట్టారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ మాట్లాడుతూ.. జిహెచ్ఎంసిలో అన్ని సమస్యలేనని.. వ్యవస్థ కుప్పకూలిపోయి పాలన పడకేసిందన్నారు. కనీసం స్ట్రీట్ లైట్స్ కూడా వెలగడం లేదని హైదరాబాద్ పరువు పోతుందన్నారు. **మిగతా సిటీ 3వ పేజీలో**

## గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి



ప్రమాదంలో మృతిచెందిన ఆకుల సాయిక్రిష్ణ(ఫైల్‌ఫోటో)

గచ్చిబౌలి, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త : ఆర్‌టిసి బస్సు పక్క నుంచి బైక్ మీద వెళ్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బైక్ స్కిట్ కావడంతో బస్సు వెనుక చక్రాల కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ ఆటోనగర్‌కు చెందిన ఎ.రమణ కుమారుడు ఆకుల సాయిక్రిష్ణ(26) నగరానికి వచ్చి గచ్చిబౌలి జనార్ధనరెడ్డి నగర్‌లోని సునితారెడ్డి మెన్స్ పిజి హాస్టల్‌లో నివాసం ఉంటూ గచ్చిబౌలిలో ఉన్న టెక్ ఔట్స్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కాగా రోజు మాదిరిగానే సోమవారం ఉదయం తాను నివాసం ఉంటున్న హాస్టల్ నుంచి పనిచేస్తున్న కార్యాలయానికి తన ద్విచక్రవాహనం హోండా సిబి (ఎపి16ఎఫ్‌బి 2310)లో డిఎల్ఎఫ్ రోడ్డు మీదుగా బయలుదేరాడు. రాడిసన్ హోటల్ మీదుగా టిఎస్ఆర్ టిసి షటిల్ బస్సు (టిఎస్09 జెడ్7782) రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి డిఎల్ఎఫ్ వైపు వస్తుంది. ఈ క్రమంలో రాడిసన్ హోటల్ వెనుక ఉన్న చౌరస్తా మీద సాయిక్రిష్ణ తన ద్విచక్ర వాహనాన్ని వేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న ఆర్‌టిసి షటిల్ బస్సును ఏడమ వైపు నుంచి ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించాడు. ఈక్రమంలో బైక్ ఒక్కసారిగా స్కిడ్ కావడంతో సాయిక్రిష్ణ ద్విచక్రవాహనం మీద నుంచి కిందపడి బస్సు వెనక చక్రాల కింద పడిపోయాడు.

ఈ ప్రమాదంలో సాయిక్రిష్ణ తనకు తీవ్ర గయాలు కాగా అక్కడికక్కడే మృతిచెం దాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీ సులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. గచ్చిబౌలిలో నివాసం ఉండే సాయిక్రిష్ణ బాబాయి కుమార్తె వినీత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పెళ్లిపేరుతో నమ్మించి 16 ఏళ్ల బాలికపై లైంగిక దాడి

### తల్లిదండ్రుల ఫిర్యాదుతో యువకుడిపై పోక్సో కేసు

హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: సోషల్ మీడియాలో పరిచయమైన ఓబాలికను ప్రేమ పేరుతో మభ్యపెట్టి ఆమెకు దగ్గరయ్యాడు ఓయువకుడు. ఆతర్వాత పెళ్ళి చేసుకుంటానని నమ్మించి, నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్ళి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆబాలిక గర్భం దాల్చడంతో ఈవిషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. అమీర్‌పేట్‌కు చెందిన నవీన్‌కుమార్ (19) బైక్ మెకానిక్ చేస్తూ జీవనం గడుపుతున్నాడు. అతనికి సోషల్ మీడియాలో పటాన్‌చెరువుకు చెందిన 16ఏళ్ల బాలిక పరిచయమైంది. దీంతో ఆమెను ప్రేమిస్తున్నట్లు నమ్మించాడు. ఆతర్వాత పెళ్ళి చేసుకుంటానని మభ్యపెట్టాడు. కొన్నినెలల తర్వాత నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్ళి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అయితే బాలికకు ఇటీవలే ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో బాలికను గాంధీ హాస్పిటల్‌కు తరలించగా ఆమె గర్భిణీ అని తేలింది. దీంతో తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నవీన్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించగా బాలికకు ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతుంది.

## శ్రీకర ఆసుపత్రి బ్లడ్‌బ్యాంక్ లైసెన్సును రద్దు చేసిన డిసిఏ




మదీనగూడలోని శ్రీకర ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : అక్రమంగా బ్లడ్ బ్యాంకును నిర్వహిస్తు మానవ ప్లాస్మా, రక్తాన్ని నిల్వ ఉంచడంతో పాటు ఎక్కువ ధరకు విక్రయిస్తున్న మియాపూర్‌లోని శ్రీకర ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు లైసెన్సును తెలంగాణ రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ) రద్దు చేసింది. ఆర్.రాఘవేంద్రనాయక్ అనే వ్యక్తి మూసాపేట భవానీనగర్‌లోని ఓ రెసిడెన్షియల్ భవనంలో హైమో సర్వీస్ లేబోరేటరీస్ పేరుతో రక్తనిధి కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. నగరంలోని పలు ప్రాంతాల్లో రక్తం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా మానవ రక్తాన్ని అక్రమంగా సేకరించి సదరు లేబోరేటరీలో నిల్వ ఉంచి నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. ఈ వ్యవహారంపై సమాచారం అందుకున్న డిసిఎ అధికారులు ఫిబ్రవరి 2వ తేదీన హైమో సర్వీస్ లేబోరేటరీ మీద దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో అక్రమంగా మనిషి ప్లాస్మా, రక్తాన్ని, సెరియంను నిల్వ ఉంచడంతో పాటు అక్రమంగా విక్రయాలు సాగిస్తున్న వ్యవహారం వెలుగు చూడగా, అధికారులు హైమో సెంటర్‌ను సీజ్ చేశారు. నిర్వాహకుడు రాఘేంద్ర నాయక్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా, రాఘవేద్ర నాయక్ సదరు రక్తాన్ని మియాపూంలోని శ్రీకర ఆసుపత్రి బ్లక్ బ్యాంక్, దారుల్‌షఫీలోని న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ధర్మాపేట్‌లోని ఆర్ఆర్ బ్లడ్ బ్యాంకుల నుంచి సేకరిస్తున్నట్లు తెలుసుకున్నారు. హైమో సర్వీస్ లేబోరేటరీ నుంచి 6వేల యూనిట్ల రక్తాన్ని డిసిఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నగరంలోని పలు బ్లాడ్‌బ్యాంకుల నుంచి సేకరించిన రక్తాన్ని రాఘవేంద్రనాయక్ 700 రూపాయలకు యూనిట్ చొప్పున కొనుగోలు చేసి బహిరంగ మార్కెట్‌లో 3800 రూపాయలకు యూనిట్ చొప్పున విక్రయిస్తున్నట్లు తెలుసుకున్నారు. దీంతో స్వాధీనం చేసుకున్న రక్తాన్ని సీజ్ చేయడంతో పాటు హెచ్ఐవి, హెచ్‌సివి, వైరల్ ప్రాక్టిస్ పరీక్షల సామాగ్రిని సైతం స్వాధీనం చేసుకున్నారు. రాఘవేంద్ర నాయక్ ఇచ్చిన సమచారంతో డ్రంగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు మదీనగూడలోని శ్రీకర ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకును తనికీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న కారణంగా శ్రీకర ఆసుపత్రి బ్లడ్‌బ్యాంకు లైసెన్సును రద్దు చేశారు. ఈ తనిఖిల్లో డిసిఏ డైరెక్టర్ జనరల్ వివి.కమలాసన్‌రెడ్డి పర్యవేక్షణలో డిప్యూటీ డైరెక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి, అసిస్టెంట్ డైరెక్టర్ జి.శ్రీనివాస్, డ్రగ్ ఇనిస్పెక్టర్లు ఎస్.సహజ, ఎం.చంద్ర శేఖర్, పి.సంతోష్, కార్తీక్ శివ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మనువాదాన్ని తిరిగి అమలు చేయాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డి



సదస్సులో మాట్లాడుతున్న చాడ వెంకట్‌రెడ్డి

3లో

## జవహార్‌నగర్ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మల్కాజిగిరి జిల్లా జవహార్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్యపై అసమ్మతి వర్గం పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. నగరపాలక సంస్థలో మేయర్ సహా 28 మంది కార్పొరేటర్లు ఉన్నారు. సోమవారం ఓటింగ్ నిర్వహించగా 20 మంది ఆమెకు వ్యతిరేకంగా ఓటేశారు. ఈ మేరకు ఆర్డీవో ప్రకటించారు. అవిశ్వాస తీర్మానంపై సమావేశానికి అసమ్మతి వర్గానికి చెందిన 20 మంది కార్పొరేటర్లు ప్రత్యేక వాహనంలో హాజరయ్యారు. కీసర ఆర్టీవో వెంకట ఉపేందర్ ఓటింగ్ నిర్వహించారు. జవహార్‌నగర్ కార్పొరేషన్‌లో మొత్తం 28 మంది కార్పొరేటర్లు ఉండగా..గతంలో అనారోగ్యంతో 16వ డివిజన్ కార్పొరేటర్ మృతి చెందారు. మిగిలిన 27 మందిలో 20 మంది మేయర్‌పై అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తూ ఓటేశారు. అనంతరం ఆర్టీవో వెంకట ఉపేందర్ మాట్లాడుతూ 20 మంది అవిశ్వాసానికి అనుకూలంగా ఓటేసినట్లు ప్రకటించారు. సమావేశానికి సంబంధించిన పూర్తి వివరాలను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఓటింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జవ హార్‌నగర్ ప్రాంతంలో పోలీసులు 144 సెక్షన్ విధించారు.

### స్వలాభం కోసం ఈ ప్రక్రియకు తెరలేపారు: మేకల కావ్య



అవిశ్వాసం నెగ్గిన నేపథ్యంలో కార్పొరేషన్ కార్యాలయం నుంచి మేయర్ కావ్య వెనుదిరిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై అకారణంగా అవిశ్వాసం ప్రకటించారని.. అసమ్మతి వర్గంలోని కొందరు తమ స్వలాభం కోసం ఈ ప్రక్రియకు తెర లేపారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ కబ్జాదారులతో కూడిన అసమ్మతి వర్గం నాయకులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.



నటరాజస్వామికి సమర్పిస్తున్న పుష్పాంజలిలో ఓ దృశ్యం

ప్రఖ్యాత భరతనాట్య నాట్యాచారిణి, అర్జా వర్షిణి పిన్న వయస్సు నుండే భారతీయ శాస్త్రీయ నృత్యం భరతనాట్యంపై అభిరుచి మక్కువతో ప్రముఖ గురువు వి.ఎస్. రామమూర్తి తనయ మంజుల రామస్వామి వద్ద సంపూర్ణ శిక్షణపొంది భారత మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్‌కలాం చేతులమీదుగా అవార్డును పొందడం విశేషం.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కార్పోరేటర్

## ఘనంగా శ్రీపోచమ్మ తల్లి వార్షికోత్సవం

జీడిమెట్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఎస్ఆర్ నాయక్ నగర్‌లో గల శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం 19వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు 130 డివిజన్ కార్పోరేటర్ హిమలత సురేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి : కొలను శ్రీనివాస్‌రెడ్డి



ఆలయ ముఖద్వారానికి భూమి పూజ చేస్తున్న కొలను శ్రీనివాస్‌రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఆలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కొలను శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఉమామహేశ్వర స్వామివారి దేవస్థానంకు సంబంధించిన ఆలయ ముఖ ద్వారంకు సంబంధించిన కమాన్ భూమి పూజ సోమవారం ఉదయం 10.38గంటలకు ఆలయ ఛైర్మన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతుల మీదుగా భూమి పూజ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, ఆలయ పూజారి శ్రీకాంత్‌చారి, నర్మదా, అర్జున, లక్ష్మణ్, దశరథ, ముత్యాలు, టైగర్ సత్తిరెడ్డి, ప్రేమ్‌కుమార్, కుమార్‌రెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, బిక్షపతి, రామ్‌చంద్రనాయక్, కొదమగుండ్ల అమృతయ్ (సన్నీ), వివి రమణ, సరిత, లక్ష్మీ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి : బిజెపి



సికింద్రాబాద్ డీసీని సత్కరిస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: సికింద్రాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సుభాష్ రావ్‌ను సోమవారం అడ్డగుట్ట బిజెపి నాయకులు సన్మానించారు. అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న పెండింగ్ సమస్యలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన దృష్టికి తెచ్చి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గాజుల హంసరాజ్, వేణుగోపాల్, నరేందర్, జి.ఉదయ్ యాదవ్, శివలింగం, శివాజీ, ప్రసాద్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగంగౌడ్ త్వరగా కోలుకోవాలి

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



లింగంగౌడ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని గోల్నాకలోని తన నివాసంలో కోలుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగంగౌడ్‌ను సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పరామర్శించారు. లింగంగౌడ్ త్వరగా కోలుకోవాలని తిరిగి యధావిధిగా నిత్యకార్యక్రమాల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, ఆర్.కె. బాబు, లక్ష్మణ్, సురేష్‌గౌడ్, జనార్ధన్ పాల్గొన్నారు.

## బేగంపేట ఫ్లై ఓవర్‌పై మరో ప్రమాదం

బేగంపేట ఫిబ్రవరి 19,ప్రభాతవార్త : బేగంపేట ఫ్లై ఓవర్ పైన సోమవారం తెల్ల వారు ఝామున మరో కారు ప్రమాదానికి గురైంది.బేగంపేట ఫ్లై ఓవర్ రెండుగా విడిపోతున్న ప్రాంతంలో ఎత్తు తక్కువగా ఉన్న డివైడర్ ను గుర్తించలేని వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో పదుల సంఖ్యలో ప్రమాదాలు చోటు చేసుకోగా పలువురు గాయపడగా,కొందరు ప్రాణాలు కోల్పోయారు. అయినా అధికారులు మాత్రం ఈ సమస్యపైన దృష్టి సారించకపోవడం పై వాహనదారుల నుంచి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ ఫ్లై ఓవర్ పైన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నా,జీహెచ్ఎంసీ,ట్రాఫిక్ అధికారులు స్పందించకపోవడం వారి బాధ్యతారాహిత్యాన్ని వెల్లడిస్తుంది. నిత్యం ముఖ్యమంత్రి,మంత్రులు, వీవీఐపీలు ప్రయాణించే ఈ ఫ్లై ఓవర్‌పైన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం తెల్లవారు ఝామున సికింద్రాబాద్ వైపు నుంచి గచ్చిబౌలీ కి వెళుతున్న టీఎస్ 07 యూఎమ్ 1920 కారు తెల్లవారు ఝామున గం 5.30నిల సమయంలో బేగంపేట ఫ్లై ఓవర్ పైన ఉన్న డివైడర్‌ను గుర్తించలేక ఢీకొంది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న షామీర్‌పేట,హకీంపేటకు చెందిన గౌతం (22)ప్రైవేటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి గాయాల పాలయ్యాడు.వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించారు. కేసు బేగంపేట ఇన్స్‌పెక్టర్ సీహెచ్ రామయ్య దర్యాప్తు చేస్తున్నారు.

## మేడారం జాతరలో పర్యావరణాన్ని కాపాడాలి



క్లాత్ బ్యాగ్‌లను ఆవిష్కరిస్తున్న హారి, భద్ర

సైఫాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మేడారం జాతరలో పాల్గొనే రెండు కోట్ల మంది భక్తులు జీవవైధ్యాన్ని, జీవులను, వృక్షాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ ఛైర్మన్ డా. ఇప్పనపల్లి హారి, అధ్యక్షుడు సి.హెచ.భద్ర విజ్ఞప్తి చేశారు. గత 12 సంవత్సరాలుగా పర్యావరణ సంస్థ చేస్తున్న సేవలను వారు అభినందించారు. పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు 'సేవ్ మేడారం-క్లిన్ మేడారం, క్లిన్ మేడారం సే నొటు ప్లాస్టిక్' వాల్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ జాతరలో విచ్చలవిడి కాలుష్యాన్ని విడుదల చేయకుండా ప్లాస్టిక్‌ను ఎక్కడ బడితే అక్కడ పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్లాసిక్ నివారణ కోసం తమ సంస్థ ఉచితంగా లక్ష క్లాత్ బ్యాగ్‌లు ఉచితంగా పంపిణి చేస్తున్నామ వని వారు బ్యాగ్‌లను ఆవిష్కరించారు.

## ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి ప్రకటన సిగ్గుచేటు

సైఫాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: జిహెచ్ఎంసి పరిధిలో నిత్యం నడిచే వేలాది ఆర్టీసీ బస్‌లను ప్రభుత్వం మేడారం జాతరకు తరలించడంతో సోమవారం ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బస్‌లు చాలా తక్కువగా వచ్చాయి. కిక్కిరిసిన ప్రయాణికులతో బసులు నడిచాయి. ప్రయాణికులు చాలా సేపు బస్టాప్‌లలో బస్‌ల కోసం పడిగాపులు కాయవలిసి వచ్చింది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్దులు చెప్పలేనంత విధంగా ఇబ్బందులకు గురై అసహనం కోల్పోయారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ ఆరు వేల బస్సులను ప్రత్యేకంగా మేడారం జాతరకు పంపుతున్నామని ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ప్రకటన చేయడం పట్ల ప్రయాణికులు అగ్రహం వ్యక్తం చేశారు.

## హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో ఎడ్యూకేషన్ ఎమర్జెన్సీ తేవాలి

### తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం



విద్యారంగ సమస్యలపై రూపొందించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న టిడిఎఫ్ ప్రతినిధులు

హైదరాబాద్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో ఎడ్యూకేషన్ ఎమర్జెన్సీని తీసుకువచ్చి విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యారంగ సమస్యలు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు అనేఅంశంపై రూపొందించిన డ్రాఫ్టరిపోర్టును టిడిఎఫ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ గాదె గోపాల్‌రెడ్డి, టిడిఎఫ్ యుఎస్ఏ ప్రెసిడెంట్ మధు.కె.రెడ్డి, టిడిఎఫ్ ఇండియా ఛైర్మన్ ఎమ్ గోనారెడ్డి, విశ్రాంత ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ శివారెడ్డి, తదితరులు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యారంగ పరిస్థితి చూస్తే తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థులకు కనీసం అవగాహన లేకుండా విద్యావిధానం కొనసాగడం విచారకరమన్నారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మూడవ తరగతి లెక్కలు కూడా చేయలేకపోతున్నారన్నారు. అలాగే పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులు కూడా లీవ్ లెటర్ కకూడా రాయలేని స్థితిలో ఉన్నారని ప్రభుత్వ నివేదికలే వెల్లడిస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలతో విద్యారంగ సమస్యలపై విద్యాశాఖ నియంత్రణ లేనట్లు అర్థమవుతుందన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన పోల్కం



బేగంబజార్, ఫిబ్రవరి 19ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి సెల్ సీనియర్ ప్రధాన కార్యదర్శి పోల్కం శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు దర్జీ కులస్థులను బిసి.డి. నుంచి ఏగ్రూపులోకి మార్చాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు వన్నివంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మేరు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి అదిమూల శంకర్,గంగారపు దశరత్,రైతు సంఘం చౌటుప్పల్ మండలం అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, పొల్కం వినయ్‌రాజ్,మునగాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమర్ షహీద్ భగత్‌సింగ్' పుస్తకావిష్కరణ



జయసూర్య రచించిన 'అమర్ షహీద్ భగత్‌సింగ్' పుస్తకాన్ని ఆవిష్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: అశోక్‌నగర్ సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక అశోక్‌నగర్ సాంస్కృతిక కేంద్రం నూతన భవన సముదాయంలో సాహితీ-సంగీత-సమ్మేళనం కార్యక్రమం అధ్యక్ష, కార్యదర్శులు బి.రామ్మూర్తి, బి.సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రచయిత జయసూర్య రచించిన 'అమర్ షహీద్ భగత్‌సింగ్' పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో కళారత్న బ్నిం, ప్రముఖ సాహితీవేత్త లక్ష్మణరేఖ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కవితామాధురి ఆధ్వర్యంలో 'సరాదా క్విజ్', మల్లిక, లక్ష్మి, శశిధర్ ఆధ్వర్యంలో సంగీత విభావరి, మాస్టర్ శశిధర్ ఆధ్వర్యంలో చిత్రకళాప్రదర్శన కార్యక్రమం సిహెచ్.కృష్ణ, కవితామాధురి ఆధ్వర్యంలో జరిగింది.

## కంటోన్మెంట్‌కు సాయన్న సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే మల్లారెడ్డి



మాజీ ఎమ్మెల్యే సాయన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు మల్లారెడ్డి,లాస్య నందిత తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: దివంగత మాజీ ఎమ్మెల్యే కంటోన్మెంట్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి,సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాధించుకున్న ఏకైక వ్యక్తి సాయన్న అని మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే సి.హెచ్. మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌లు తెలిపారు. సాయన్న ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కార్ఖానలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, లోకనాధం, అనితా ప్రభాకర్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు తేజ్‌పాల్, పనస సంతోష్, వేణుగోపాల్ రెడ్డి, బి.నారాయణ, తేలుకుంట సతీష్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### 2వ వార్డులో ఘనంగా సాయన్న వర్ధంతి వేడుకలు

కంటోన్మెంట్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సాయన్న ప్రధమ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం 2వ వార్డు డబుల్‌బెడ్ కాలనీ వద్ద బిఆర్ఎస్ నాయకులు వంగ నరేశ్, రఫీక్, బాల్‌రాజ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రఘురామ్, అంజనేయులు, నయీం, ధన్‌రాజ్, కుమార్ గౌడ్, జిలానీ, ఫఘూర్, గౌస్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణతైలం వెలుగుతున్నంతవరకు నలుగురి కోసం వెలుగుతూనే ఉండేవాడే కవి

### ప్రముఖ గాయకుడు జయరాజ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: 'తెచ్చింది ఎవరు-ఇచ్చింది ఎవరు' పేరుతో తెలంగాణ ఉద్యమం ధగా చేయబడుతుందని పలువురు వక్తలు ఆవేధన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో "తెచ్చింది ఎవరు-ఇచ్చింది ఎవరు' పేరుతో ప్రముఖ గాయకుడు సుక్క రామ్‌నర్సయ్య ఆధ్వర్యంలో సభా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ గాయకుడు జయరాజ్ మాట్లాడుతూ ప్రకృతి వెలిగించిన అందమైన దీపం లాంటిది జీవితం, ఇందులో ప్రాణతైలం వెలుగుతున్నంతవరకు నలుగురి కోసం వెలుగుతూనే ఉండాలన్నారు. కవి అనేవాడు అలా బ్రతకాలని, అలాంటి ఉన్నతమై ఆశయాల కోసం కవి ఆ దిశగా ముందుకు సాగాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో నాలుగుకోట్ల గొంతుల నినాదం, తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని వేలాది బిడ్డల ప్రాణ త్యాగాలని, ఒక వ్యక్తికో లేదా ఒక పార్టీకో కట్టబెడుదామా అరవై ఏండ్ల పోరాటాన్ని నిర్వీర్యం అవుతుంటే చూస్తూఊరుకోవద్దన్నారు. తెలంగాణ మట్టి కాదు, తెలంగాణ అంటే ప్రాణాలను సైతం లెక్కచేయ్యని యుద్ధభూమిగా మాట్లాడుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలంతా మేల్కొని నిజాలుమాట్లాడుకోవడంతో పాటు త్యాగాల గొంతులెత్తాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రముఖ సినీ దర్శకులు శంకర్ పాల్గొన్నారు.

# నవతరానికి స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్





మహేంద్రహిల్స్‌లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నేత మల్క కొమురయ్య తదితరులు, శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పిస్తున్న భరత్‌సింహారెడ్డి





చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గన్న డా.సత్యం శ్రీరంగం, శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాధవరం కాంతారావు



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసిన భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

**కంటోన్మెంట్..** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సోమవారం మహేంద్రహిల్స్‌పికెట్ చౌరస్తా, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో బిజెపి నాయకులు నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని ఆయన సేవలను కొనియాడారు.

**పేట్‌బషీరాబాద్,.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీలో ఆర్య క్షేత్ర సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మేడ్చల్ అర్బన జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యక్షేత్ర సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉమాపతిరావు, సుచిత్ర డివిజన్ అధ్యక్షుడు వి.రవీందర్‌రావు, ఆర్.చందర్‌రావు, కిసాన్‌రావు, మోహన్‌రావు, కుంట సిద్దిరాములు, మాధవరెడ్డి, సంపత్ మాధవరెడ్డి, జ్ఞానేశ్వర్, మధుసూధన్, నరసింహారెడ్డి, చక్రి, నరేందర్‌రెడ్డి, ఏళ్ల గౌడ్, నాగేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, నార్ల కంటి దుర్గయ్య, శ్రీకాంత్‌రెడ్డి, నాగదీప్‌గౌడ్, గజ, శ్రవణ్, అబిద్, నరేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**కెపిహెచ్‌బి కాలనీ..** ధైర్యానికి, దేశభక్తికి మారుపేరు, నవతరానికి స్ఫూర్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని, సమాజంలో జరుగుతున్న అన్యాయాలని ఎదరించిన చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నేటి యువత నడవాలని టిపిసిసి అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. సోమవారం కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ జనతనగర్‌లోని శివాజి చౌక్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా భజరంగ్ దళ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సత్యం శ్రీరంగం ముఖ్య అతథిా హాజరై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, స్థానిక నిర్వాహకులు రాము, సాయిగౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

**కెపిహెచ్‌బి కాలనీ..** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్క రించుకుని కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని కెపిహెచ్‌బి రోడ్ నెంబర్‌లో యోగేష్ ప్రభు ఆధ్వర్యంలో మూసాపేట్ మాణిక్ హారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన నివాళులర్పించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు కాంతారావుని శాలువాతో తస్కరించారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ ఎవరి పేరు చెబితే శత్రువులు భయపడిపోతారో ఎవరి పేరు చెబితే హిందూ మతంలో ఉత్సాహం ఉరకలెత్తుతుందో ఎవరిపేరు చెబితే గెరిల్లా యుద్ధం గుర్తుకొస్తుందో ఆయనే మరాఠా మహాయోధుడు చత్రపతి శివాజీగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకలు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

**అఫ్జల్‌గంజ్..** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిన్ని పురస్కరించుకుని సోమవారం గౌలిగూడ శివాజీ బ్రిడ్జిపై ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి తెలంగాణ భజరంగ్ సేనా ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం హిందు సామ్రాజ్యవాదం కోసం శివాజీ మహారాజ్ పోరాటం చేశారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో సేనా ప్రతినిధులు శ్రీనివాస్‌గుప్త, రంజనీశ్రీరామోజ్, శ్రీనివాస్, సునీల్ అగర్వాల్, మనోజ్‌మెుగులుగిద్ది, అభినవ్ తివారి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**జీడిమెట్ల..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం మహదేవపురం చౌరస్తాలో సోమవారం ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిపిసిస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోలన్ హనుమంత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాదేవపురం కమిటీ సభ్యులు, 125 డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలను అపహరిస్తున్న నిందితుల అరెస్ట్

### రూ,4లక్షల50 వేలు స్వాధీనం

దుండిగల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: గొర్రెలు, మేకలను దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను దుండిగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, చిలెపల్లి తండాకు చెందిన రాథోడ్ రాజు(45), రాథోడ్ సీతారామ్(26), బానోత్ శివాజీ(51), రాథోడ్ రాజేశ్(50), రాములు వీరందరూ స్నేహితులు. కలిసి తిరుగుతూ మధ్యం పార్టీలు చేసుకుంటూ జల్సా చేస్తుండేవారు. రాథోడ్ రాజు వివిధ నేరాల్లో జైలు జీవితం గడిపి తిరిగి వచ్చాడు. జల్సాలకు డబ్బులు లేకపోవడంతో మిగితా స్నేహితులతో కలిసి అక్రమార్గాన సంపాదించుకునేందుకు గొర్రెలు, మేకలు దొంగతనాలు చేయడం మొదలు పెట్టారు. జీవాలు ఉన్న షెడ్ల వద్ద ఎవరు లేని సమయంలో, మేతకు వచ్చిన మందలలో గుట్టుచప్పుడు కాకుండా ఎత్తుకెల్తుండేవారు. వాటిని తుఫాన్ వాహనంలో ఎక్కించుకొని బీదర్ మార్కెట్ సమీపంలో ఉన్న ఖానాపూర్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అదివారం భౌరంపేట ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా తుఫాన్ వాహనంలో అనుమానస్పదస్థితిలో గొర్రెలు తరలిస్తుండడంతో వారిని అడుగగా పొంతనలేని సమాధానం తెలపడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నేరాలు అంగీకరించడంతో వారి వద్ద రూ,4లక్షల50వేలు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి సోమవారం నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు రాములు పరారీలో ఉన్నాడు. మూగజీవాలను అపహరిస్తున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

### క్రిస్టియన్ జెఎసి ఉద్యమ కారుల రాష్ట్ర స్థాయి సదస్సు

సైఫాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: తెలంగాణ క్రిస్టియన్ జెఎసి ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి సదస్సు త్వరలో రవీంద్రభారతిలో నిర్వహిస్తామని జెఎసి ఛైర్మన్ జిలకర రవికుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు

### ముషీరాబాద్ మండల ఉపవిద్యాశాఖాధికారి చిరంజీవి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలను పటిష్టంగా నిర్వహించబోతున్నట్లు ముషీరాబాద్ మండల ఉపవిద్యాశాఖాధికారి చిరంజీవి అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాలయంలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి ఆధ్వర్యంలో మారేడ్‌పల్లి మండల ఉపవిద్యాశాఖాధికారి బాలునాయక్, అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగరావుల సమక్షంలో సిఎస్, డిఓలకు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి శిక్షణ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రిషికాంత్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్‌కుమార్,ప్రిన్సిపాల్ విఠలాచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ మార్చి 18వ తేదీ నుండి జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీ ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణను విజయవంతం చేసే బాధ్యత సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, కస్టోడియం ఇతర ఉన్నతాధికారులపైనే ఉంటుందని అన్నారు. ఏ చిన్న పొరపాటు చేసినా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు ఆగమవుతాయని,నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారుల పట్ల క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

తెలంగాణ పునర్నిర్మాణము.. అభివృద్ధి దృక్పథాలపై

## ఈ నెల 26 నుంచి ఒయూలో జాతీయ సదస్సు

తార్నాక, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ సోసియాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణము... అభివృద్ధి దృక్పథాలు అనే అంశంపై ఈ నెల 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు నేషనల్ సెమినార్ డైరెక్టర్ ప్రొ.సి.గణేష్ తెలిపారు. ఈ నెల 26న ఒ.యూ ఆర్ట్స్‌కళాశాలోని 133 హాల్లో ఉదయం 10 గంటలకు జాతీయ సదస్సు ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. గౌరవ అతిథులుగా వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్, ప్రొ.కొదండరాం పాల్గొంటారని తెలిపారు.

## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



వేడుకలలో పాల్గొన్న ఏసీపీ రవీందర్, ఇన్స్‌పెక్టర్ పరుశురాం,ప్రకాష్‌పాటిల్,మాజీ కార్పోరేటర్ అరుణాగౌడ్

బేగంపేట ఫిబ్రవరి 19,ప్రభాతవార్త : మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తెలంగాణా గోల్డ్ అండ్ సిల్వర్ రిఫైనరీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జనరల్ బజార్‌లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా శివాజీ చిత్రపటానికి పలు వురు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.అనంతరం జనరల్ బజార్ ,సుభాష్ రోడ్,ఆర్పీరోడ్ బాటాల మీదుగా పాట్ మార్కెట్ వరకు జై శివాజీ,జైజై శివాజీ అంటూ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహంకాళీ ఏసీపీ బీ.రవీందర్, ఇన్స్‌పెక్టర్ పరుశురాం,మాజీ కార్పోరేటర్ అత్తెల్లి అరుణా శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు నరసింగం సతీష్,ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, అసోసియేషన్ సలహాదారు ఉజ్జయినీ మహాకాళీ దేవస్థాన ధర్మకర్త జగదీష్ ప్రసాద్ వర్మ,కొసికే కిషోర్ కుమార్,అరుణ్‌భట్,మాజీ ధర్మకర్త మహేష్‌యాదవ్, సందీప్ వర్మలతో పాటు పెద్ద ఎత్తున మరాఠీయులు పాల్గొన్నారు.

### చర్యలు చేపడతాం: ఉత్తర మండల ట్రాఫిక్ ఏసిపి జి.శంకరరాజు

బేగంపేట ఫిబ్రవరి 19,ప్రభాతవార్త : బేగంపేట ఫ్లై ఓవర్ పైన ప్రమాదాలకు కారణమైన డివైడర్‌ను తాను పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఉత్తర మండల ట్రాఫిక్ ఏసీపీ జీ.శంకరరాజు ,ప్రభాతవార్త,కు తెలియజేసారు. జనవరి 6వతేదీ,జనవరి 27వతేదీన ఇదే ఫ్లై ఓవర్‌పైన జరిగిన ప్రమాదాలపై ప్రభాత వార్త హైదరాబాద్ మినీలో అతివేగంతో డివైడర్‌ను ఢీకొన్నకారు, ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా,అనే కథనాలు ప్రచురితమయ్యాయి.ఈ విషయమై ఏఉత్తర మండల ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజును ప్రభాత వార్త వివరణ కోరగా పై విధంగా స్పందించారు.

## ఫిల్మ్‌నగర్‌లో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి..

ఈ ప్రమాద ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ ఆస్తినష్టం జరిగింది. వేసవి కాలం వస్తుండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారులు చెబుతున్నారు. వేసవి వచ్చిందంటే చాలు ఎక్కడో చోట అగ్నిప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అగ్ని ప్రమాద నివారణ చర్యలు ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## నగర బస్సులు మేడారంకు

బస్సుల్లో ప్రయాణించడం కష్టమే. మహాలక్ష్మీ పేరుతో మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ పథకం కింద నగరంలో తిరిగే మహిళల సంఖ్య 18 లక్షల వరకు ఉంది. ఇలాంటి తరుణంలో మేడారం జాతరకు ఎక్కువ బస్సులు వెళుతున్నాయి. మేడారం జాతర రోజుల్లో నగరంలో 2850 బస్సులకు గాను కేవలం 850 మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. దీంతో ఈ రోజుల్లో ఎక్కువ మంది ప్రత్యామ్నాయం చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

## సంఘ విద్రోహ శక్తులపై చర్యలు తీసుకోవాలి : సిఐ ఎల్ఎన్.రెడ్డి

కంటోన్మెంట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లో గిరిజన హాస్టల్, ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లో తాగుబోతులు, సంఘ విద్రోహ శక్తులు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మినారాయణ రెడ్డి హెచ్చరించారు. సోమవారం ఆయా ప్రాంతాలను పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆటోలను నిలుపుకొని పరిసర ప్రాంతాల్లో మద్యం సేవించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. అలాంటి తాగుబోతులు, సంఘ విద్రోహశక్తులు న్యూసెన్స్ చేస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్లు ఆశీర్వాదం, లాలూనాయక్, హాస్టల్ అధికారిని నీలిమా తదితరులు పాల్గొన్నారు.

## గ్యార్వీ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



అన్నదాన కార్యాక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని బోయిగూడ రైల్ కళారంగ్ కాలనీలో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాల్లో బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం జరిగిన అన్నదానం కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో కార్పొరేటర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీకృష్ణరాయబారము పౌరాణిక పద్యనాటకం



నాంపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, శృంగేరి మఠం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం సంయుక్త ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మరదాపు రాంమోహన్ రావు సమర్పణలో కె.రామయ్య దర్శకత్వంలో అద్భుతంగా ప్రదర్శించిన శ్రీకృష్ణరాయబారము పౌరాణిక పద్యనాటకం అధిక సంఖ్యలో విచ్చేసిన ఔత్సాహిక రంగస్థలప్రియులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇందులో విదురుడుగా పొత్తూరి సుబ్బారావు, భీష్ముడుగా ఎస్.రామచంద్రరావు, ద్రోణుడుగా ఎస్.లింగారెడ్డి, శ్రీకృష్ణుడుగా జి.నారాయణస్వామి, ధుర్యోధనుడుగా బాలనాగేశ్వర రావు, కర్ణుడుగా మల్లాది వెంకటరమణ, ధృతరాష్ట్రుడుగా వివిఎల్.నర్సింగరావు, గాంధారిగా పి.సావిత్రిలు తమతమ పాత్రల్లో ఇమిడిపోయి సహజనటనతో మైమరపించారు.



ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా పురానాపూల్ నుండి ఇమ్లీబన్ వరకు ఊరేగింపు



నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటి పూర్ణ

## అన్నిపార్టీలు యాదవులకు 2 ఎంపి సీట్లు కేటాయించాలి

### యాదవ హక్కుల పోరాట సమితి డిమాండ్



అభివాదం చేస్తున్న వంశీమోహన్‌యాదవ్, మేకల రాములు యాదవ్ తదితరులు

హైదరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు యాదవులకు రెండు ఎంపి సీటున్ల ఇవ్వాలని యాదవ్ హక్కుల పోరాట సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సమితి రాష్ట్ర అధ్యక్షులు వంశీ మోహన్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న యాదవులకు అన్ని పార్టీలు అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాల్లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే ఎంపి సీటు ఇవ్వలేదని ఈసారి ఖమ్మం ఎంపి సీటును యాదవ సంఘం నేత నాగ సీతారాములుకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గుడిసె శ్రీనివాసయాదవ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గంగబోయిన రవి యాదవ్, ఐటీ కన్వీనర్ పవన్‌యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బత్తుల శ్రీనివాస్‌యాదవ్, పి.సాయికుమార్ యాదవ్, వీరేందర్ యాదవ్, యూత్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌కు ప్రతిష్టాత్మక అవార్డులు



ఆవార్డులు వరించిన విద్యార్థులతో స్కూల్ ఉపాధ్యాయులు

నాచారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ కరికుల్యులమ్)కు మూడు ప్రతిష్టాత్మక ఆవార్డులు వరించాయి. ఈ సందర్భంగా డీపీఎస్ స్కూల్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను డిపీఎస్, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మల్కా కొమురయ్య వెల్లడించారు. ఫిబ్రవరి 15న జరిగిన కేంబ్రిడ్జ్ స్కూల్ కాంక్లేవ్...సౌత్ ఏసియా, ఎక్సలెన్స్ రికగ్నేషన్ ఆవార్డు వేడుకల్లో నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మూడు అవార్డులను అందుకుందని చెప్పారు. దశాబ్ద కాలంగా నిబద్ధత, అంకిత భావంతో విద్యనందిస్తున్నాయని చెప్పారు. ది ఇన్నోవేటివ్ టీచింగ్ ఎక్సలెన్స్ అవార్డును కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్మెంట్ సీనియర్ వైస్ ప్రసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ మనిష్ దోషి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొమురయ్య సీఈఓ మల్కా కొమురయ్య, ప్రిన్సిపల్ సునితారావు, వైస్ ప్రిన్సిపల్ ఎస్ఎఫ్. శాంతి అంథోని, కోఆర్డినేటర్ సినిల్ తివారి, ఉపాధ్యాయులు శివాని నథన్, యామిని, హిమబిందు, నాన్సీథామస్, సెలిన్ శిలాజరస్, ప్రశాంత్ దీపక్‌బాయ్ జోషిలను అబినందించారు.

## పార్కు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**సిఈఓ మధుకర్ నాయక్**



మహేంద్రహిల్స్‌పార్కును పరిశీలిస్తున్న సిఈఓ మధుకర్ నాయక్,ఇంజనీర్లు గోపాలక్రిష్ణ దాస్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ ఇంజనీర్లకు సూచించారు. సోమవారం 5వ వార్డు మహేంద్రహిల్స్‌లో కోట్లాధి రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న పార్కు అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణంలో ఉన్న పార్కు ఏ స్టేజీలో ఉందని, పనుల్లో జాప్యం జరుగకుండా వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఇంజనీర్ గోపాలక్రిష్ణ దాస్, సూపరిండెంట్లు అఫ్జల్, రాజుకుమార్, ఇంజనీర్లు ఉమా శంకర్, శషాంక్, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారిగా బాధ్యతలు



కలెక్టర్‌ను కలిసి బాధ్యతలు స్వీకరించిన రఘునందన్‌గౌడ్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : వాహనదారులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని మేడ్చల్ జిల్లా రవాణాశాఖ అధికారి రఘునందన్ గౌడ్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను రఘునందన్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. తదనంతరం పేట్ బషీరాబాద్‌లోని జిల్లా రావాణాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోలని రావాణాశాఖ కార్యాలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తానని వాహనదారులకు హామి ఇచ్చారు. ఏ సమస్యలున్నా రావాణాశాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చునని వాహనదారులకు తెలియజేశారు. మేడ్చల్ కార్యాలయంలోని రావాణాశాఖ కార్యాలయంలోని వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, ఏవోలు, ఎంఈవోలు, సిబ్బంది తదితరులు రఘునందన్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛంను అందజేసి అభినందనలు తెలిపారు. గతంలో పేట్ బషీరాబాద్‌లోని విధులు నిర్వహించిన రవాణాశాఖ అధికారి కిషన్ నాయక్ రఘునందన్‌గౌడ్‌కు బాధ్యతలు అప్పగించి, ఆయన మెహదీపట్నంకు బదిలీ అయ్యారు.

### ఘనంగా శివాజీ వేడుకలు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఛత్రపతి శివాజీ జయంతి ని పురస్కరించుకొని సోమవారం అడ్డగుట్టలోని జిఎం అంజయ్య స్థూపం వద్ద నిర్వహించిన వేడుకలకు బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్ పాల్గొని శివాజీ సేవలను కొనియాడారు. అడ్డగుట్ట బిజెవైఎం అధ్యక్షుడు గెల్లు ఉదయ్ యాదవ్, బిజెపి నాయకులు నరేందర్, సాయిబాబా, మహేశ్, కన్నాభిరామ్ పాల్గొన్నారు.

## పోచమ్మ పెద్దమ్మ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం



జీడిమెట్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : ఎస్ఆర్ నాయక్ నగర్‌లో శ్రీ పోచమ్మ పెద్దమ 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలు కాలనీల పెద్దలు హాజరై ఘనంగా పూజలు నిర్వహించారు. దాదాపు 5వేల మంది భక్తులు అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారు. సాయంత్రం కాలనీలో అమ్మ వారి ఊరేగింపు కార్యక్రమం మేళతాళాల తో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలను హన్మంత్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ హరీష్ కాలనీ అధ్యక్షులు టిటికె శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మహేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు డా.గోపాల్‌రెడ్డి, బొబ్బా ప్రసాద్, రంగారావు, చారి, మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బాబి, మల్లిఖార్జునరావు, సత్యనారాయణ, సుబ్బ రాజు, పాల్గొన్నారు.

### ధర్మ పరిరక్షణే శివాజీ ధ్యేయం : ఎన్‌నాథ్ దుస్గే

వివేకానంద నగర్ కాలనీ, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : మరాఠా సామ్రాజ్య మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశం కోసం, ధర్మం కోసం శివాజీ యుద్ధాలు చేశారని, ఆయన ప్రేరణతో యువత ముందుకు సాగాలని గొందళి సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఏక్‌నాథ్ దుస్గే అన్నారు.



కూకట్‌పల్లి వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

## గోపన్‌పల్లిలో ప్రారంభమైన బోడ్రాయి పండుగ



బోడ్రాయి పండుగ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు

గచ్చిబౌలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లి గ్రామ బోడ్రాయి పండుగ వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామం మొత్తం నిర్వహించే ఈ పండుగలలో భాగంగా మూడు రోజుల పాటు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, ఈనెల 21వ తేదీన బోనాల ఉత్సవాలతో ముగియనున్నాయి. సోమవారం మొదటి రోజు సుప్రభాత సేవ, గో వృషభ పూజ, గణపతి పూజలతో పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, అఖండ దీప స్థాపన, అంకురారోహనం, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశస్థాపన, అగ్నిప్రతిష్టలతో ఆపటు లక్ష్మిగణపతి, నవగ్రహ, వాస్తు సుదర్శన హోమాలు నిర్వహించారు. జ్యోతిష్యబ్రహ్మ బ్రహ్మశ్రీ డాక్టర్ వి.చంద్రశేఖరశాస్త్రి పర్యవేక్షణలో వేదపండితులు మంత్రోచ్చరణల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోడ్రాయి పండుగ ప్రారంభ పూజా కార్యక్రమాలకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పోచయ్య, రవీంద్రప్రసాద్ దుబే, చంద్రమౌళి, నరసింహ, యాదయ్య, రాజు, రాజేందర్, అనీల్, రంగస్వామి, విష్ణు, చిన్నా, శివ, శ్రీకాంత్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పరస్పర వాక్బాణాలు

మొదటి పేజీ తరువాయి..

జిహెచ్‌ఎంసిలో పనిచేయడం కోసం డబ్బులు లేవు..అధికారులు లేరూ అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ కార్పొరేటర్లు తప్పుపట్టారు. అధికారులను నిర్లక్ష్యం చేసింది, వ్యవస్థలు నిర్వీర్యం అవ్వడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణం అని ఆరోపించారు. ప్రభుత్వం మారగానే సమస్యలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో సమస్యలు ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినవి కావని తొమ్మిదేళ్లుగా బిఆర్ఎస్ జీహెచ్‌ఎంసిని నిర్లక్ష్యం చేసిందని గత ప్రభుత్వం లెక్క తాము జిహెచ్‌ఎంసిని పక్కన పెట్టమని చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

అధికారుల సమాధానాలపై కార్పొరేటర్లు అగ్రహం.. కౌన్సిల్ హాల్‌లో అధికారుల సమాధానాలపై కార్పొరేటర్లు అగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో స్ట్రీట్‌లైట్ల సమస్యల తీవ్రంగా ఉందని కార్పొరేటర్లు తెలిపారు. గత ఆరునెలలుగా అధికారులు కనీసం సమీక్ష చేయలేదన్నారు. దీంతో కార్పొరేటర్ల అసంతృప్తి పై మేయర్ గద్వాల్ విజయలక్ష్మిస్పందిస్తూ ఆయా సమస్యలపై హౌస్ కమిటీ వేద్దామన్నారు. జోనల్ సమావేశాలకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం సరికాదని .. కార్పొరేటర్లకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని అధికారులను మేయర్ ప్రశ్నించారు. జోనల్ వారీగా స్ట్రీట్‌లైట్స్ సమస్య ఉంటే కేబుల్ శాంక్షన్ ఇవ్వడం లేదని ఎంఐఎం కార్పొరేటర్లు వెల్లడించారు.

## మొఘలు సామ్రాజ్యాన్ని ఎదురించిన ధీరుడు శివాజీ

**యూసుఫ్‌గూడ..** అసమానమైన ప్రతిభ కలిగిన వీరుడు, మొఘలు సామ్రాజ్యాన్ని ఎదురించిన ధీరుడు భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అనీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మధురానగర్ జి బ్లాక్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశభక్తికి ధైర్యానికి మారుపేరు అని భరతమాత ముద్దుబిడ్డ, స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు ఛత్రపతి మహారాజ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఏ.వి.మల్లేష్ గౌడ్, ఏ.సన్నీగౌడ్, సంతోష్‌గౌడ్, ఉదయ్‌కుమార్, అమర్‌దీప్, ఆటోయూనియన్ నాయకులు రమేష్, మధు, యూసఫ్ పాల్గొన్నారు.

**బోరబండ రాజ్‌నగర్‌లో..** ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా బోరబండ రాజ్‌నగర్‌లో సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించారు. యువత ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

**శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మహా శోభయాత్ర**

ఛత్రపతి శివాజీ మహారాజ్ సుదీర్ఘ యుద్ధ కాలంలో లెక్కలేనన్నీ యుద్దాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేశాడు. ఒక్కసారి శివాజీ సైనికాధికారి ఒక చిన్న ముస్లిం రాజును ఓడించి అతడి అందమయిన కోడలును తీసుకొచ్చి శివాజి ముందు ప్రవేశపెట్టాడు. శివాజీ ఆమెతో నాతల్లి కూడా మీ అంత అందమయినది అయిఉంటే నేను కూడా అందంగా ఉండేవాడిని అంటూ ఆమెను తల్లిలా గౌరవించి కానుకలతో ఆమె రాజ్యానికి పంపించాడు. శివాజీ లైకిక పాలకుడు శివాజి అన్ని మతాలకు అనుకూలంగా ఉండి అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికి ఆయన పాలనలో ముస్లింలు తగిన విధంగా గౌరవించబడ్డారు. ఈకార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, తెలుగు శాఖ పూర్వ అద్యక్షులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి, బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్.ఎన్. గౌతమ్‌రావు, బిజెపి రాష్ట్ర నాయకులు లంకల దీపక్‌రెడ్డి పాల్గొన్నారు.



మధురానగర్‌లో ఛత్రపతి శివాజి మహారాజ్ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పి.వి.రవిశేఖర్‌రెడ్డి



బోరబండ రాజ్‌నగర్‌లో ఛత్రపతి శివాజికి నివాళులు అర్పిస్తున్న యూత్ నాయకులు సంజీవ్ కుమార్

## ప్రకృతి ఒడిలో నేర్పే పాఠాలతో కొత్త అనుభూతి: హనుమాన్ హీరో తేజ సజ్జ

హైదరాబాద్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త: నాలుగు గోడల మధ్య చదువుకు అలవాటు పడిన పిల్లలకు ప్రకృతి ఒడిలో నేర్పే పాఠాలు కొత్త అనుభూతిని ఇస్తాయని హనుమాన్ హీరో తేజ సజ్జ అన్నారు. ఈమేరకు సోమవారం జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 25లో యూరోపియన్ న్యూరో బెస్ట్‌మైస్కూల్ ఇటలీ సంస్థ ఇండియాలో తొలిసారిగా నేచర్స్ లాప్ పేరుతో ప్రీస్కూల్, కిండర్ గార్డెన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి హనుమాన్ సినిమా హీరో తేజ సజ్జ ముఖ్యఅతిధిగా హాజరై 9వ నిజాం నవాబ్ రౌనత్ యార్‌ఖాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా విద్యార్థుల చదువులో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలకు చిన్నవయస్సునుంచే ప్రకృతికి మనకున్న అనుబంధాన్ని తెలియజేసేలా దీన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సంస్థ ఫౌండర్ చైర్మన్ ప్రసాద్ గారపాటి మాట్లాడుతూ ఇటలీ స్కూల్స్‌లో ముఖ్యంగా సహజత్వానికి దగ్గరగా..ప్రాక్టికల్‌గా పాఠాలు బోధిస్తారని, తనకు విద్యపై ఉన్న మక్కువతో ఈప్రకృతి ఒడిలో పాఠాలు అనే కాన్సెప్ట్ తీసుకువచ్చానన్నారు. రౌనత్ యార్‌ఖాన్‌కు చెందిన రెండెకరాల విస్తీర్ణంలో చిన్నారులకు,రంగులు, పూలు, పక్షుల ఇలా ప్రతి విషయాన్ని ప్రకృతిలో అండర్‌ద స్కై అనే కాన్సెప్ట్‌లో భోదిస్తామని అన్నారు. మరో ఏడాది కాలంలో 150ప్రాంతాల్లో ఈస్కూళ్లను ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అపర్ణ వెల్లూరి, సంగీత దర్శకులు ఆర్‌పి పట్నాయక్, ఇటాలియన్ ఎంబసీ ప్రతినిధి డాక్టర్ మరియా డానియల్, ఇన్‌కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ డాక్టర్ డి.సుధాకర్‌రావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


**VAARTHA CLASSIFIEDS**

**LOST**

★ I, KALYANA RAMAN RAMANUJAM S/O I. RAMANUJAM, R/O H.No. 1-1-287/11/13, Chikkadpally, Hyderabad-20,TS., state that on 02-02-2024, while travelling on my bike, from Musheerabad to Xerox shop,Opp. to Deccan Chronicle Office, Sangeeth Road, I lost my original Sale Deed bearing Reg. No. 2777/2012, Book-1,in respect of Sy.No. 325B, Admeasuring 63 Cents, situated at Arrakonam, T.N., if found anybody please context # 9346668887.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


**IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR**
**IA No. 472 of 2019 In IA No. 434 of 2018 In O.S No 508 of 2019**

**Between**
**Obaid Bin Abood Kaseri** ...**Petitioners.**
And
Sultan Abdullah Saleh & others ... **Respondents.**

To,
1. **Ali Saleh Ali Afef**, S/o. Saleh Ali Eisa Afef. Aged about 18 yrs, Occ: Student, R/o. H.No. 16-7-445/4, Near Aroosa Function Hall. Azampura, Hyderabad, TS-500024 ...Proposed Respondent No 3

It is hereby informed that my clients Mr. Obaid Bin Abood Kaseri, S/o. Abood Bin Aslam Kaseri have filed Implead Petition in Injunction petition vide **IA No. 472 of 2019 In IA No. 434 of 2018 In OS No. 508 of 2019.** You are hereby directed to appear before the court of III Addl District Judge, Ranga Reddy at LB Nagar on **28-02-2024, at 10:30 am**, failing which the court will proceed to determine the case on its merits in your absence

**By order of the court**
**Sd/- Mohammad Adnan B.A. LL.B.** Advocate
OFFICE at: RES: 8-13-67/1, Op.p. N.P.A, Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52 Cell: 9849302011,Off: 24753791 Res: 24015022,Fax: 9140-24015022 Email: adnan 1212@hotmail.

**IN THE COURT OF THE HON'BLE III ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: LB NAGAR**
**IA No. 479 of 2019 In O.S No 508 of 2019**

**Between**
**Obaid Bin Abood Kaseri** ...**Petitioners.**
And
Sultan Abdullah Saleh & others ... **Respondents.**

To,
1. **Ali Saleh Ali Afef**, S/o. Saleh Ali Eisa Afef, Aged about 18 yrs, Occ: Student, R/o. H.No. 16-7-445/4, Near Aroosa Function Hall, Azampura, Hyderabad, TS-500024 ...Proposed Respondent No 3

It is hereby informed that my clients **Mr.Obaid Bin Abood Kaseri**, S/o. Abood Bin Aslam Kaseri have filed Implead Petition in Suit vide **IA No. 479 of 2019 In OS No. 508 of 2019.** You are hereby directed to appear before the court of **III Addl District Judge, Ranga Reddy at LB Nagar** on **28-02-2024. at 10:30 am,** failing which the court will proceed to determine the case on its merits in your absence.

**By order of the court**
**Sd/- Mohammad Adnan B.A. LL.B.** Advocate
OFFICE at: RES: 8-13-67/1, Op.p. N.P.A, Shivrampally Road, R.C.H.S. Colony, Hyd-52 Cell: 9849302011,Off: 24753791 Res: 24015022,Fax: 9140-24015022 Email: adnan 1212@hotmail.

**IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE:: R.R.DISTRICT AT L.B.NAGAR.**
**I.A.NO. 74 OF 2022 IN O.S.No. 136 of 2022.**

**Between**
**Jakkidi Yadi Reddy** S/o late Basis Reddy, Aged about 64 years, Occ: Business, R/o Plot No.5, Keshavapuri colony, Sagar Road, Hasthinapuram, Karmanghat Village, Saroornagar Mandal, Ranga Reddy District. ...**Petitioner/Plaintiff.**
And
Smt. Tummalapelli Bhagya Laxmi. ... **Respondent/ Defendant.**

To,
**Smt. Tummalapelli Bhagya Laxmi** W/o Bal Reddy, Aged about 63 years, occ: housewife, R/o H.No. 11-11-132, Plot No.94, Telephone colony, Hyderabad-500 035.

Please take notice that the Petitioner/ Plaintiff herein filed the above suit against you for declaration of title and perpetual injunction and declaration to declare the Regd. Sale Deed vide Doc.No. 11771/2006 is null and void in respect of the schedule property and also filed an **IA No. 74/2022** U/o 39 Rule 1 & 2 CPC to grant interim injunction order in favour of petitioner, restraining the respondent and his agents, nominees etc., from interfering with the peaceful possession and enjoyment of the petitioner over the schedule property. The said **IA No. 74/2022** posted to **18-03-2024** for your appearance

**By order of the court**
**Sd/- G SUDHAKAR REDDY B.A., LL.B.** ADVOCATE
Phone: 9848470673 Plot No. 131, Sai Ram Nagar Colony, Opp:A.P.S.E.B. Sub- Station, Champapet, Hyderabad-500079.

**PUBLIC NOTICE**

It is informed to the Public in General that my client, Sri. Gouru Chandra Shekhar S/o Late. Gouru Satyanarayana, aged about: 44 years, Occ: Business, R/o: H.No.3-55, Shanthi Nagar Kalvancha, Hayath Nagar Mandal, Ranga Reddy District, Telangana State, is the being the joint owner and possessor of the schedule property mentioned below, being stands in name of his mother, Gouru Arunamma W/o Late. Gouru Satyanarayana.

It came to the knowledge of my client that his brothers with collusion with his mother are trying to alienate the schedule property to the third parties.

I hereby advice that the schedule property is under the court litigation, if anybody tried to purchase the schedule property by entering into Agreement of Sale, are doing at their own risk.

**SCHEDULE PROPERTY**

All that piece and parcel of the RCC built House in Survey No. 317, Plot No. 21 Part, bearing H.No. 4-12-116, to an extent of 119 Sq.Yards or 94.502 Sq. Meters Situated at: Anmagal Hayath Nagar, Hayath Nagar Village And Taluq (Arunodaya Colony, Bhagyalatha, Hayath Nagar), Ranga Reddy District and bounded by: North : : Bhagyalatha Grape Garden, South : : 25' Feet Road, East : : Part of Plot No.22, West : : Part of Plot No.21-a.

This for your information.

Sd/-
**M/s. MADEM LINGAIAH** ADVOCATE
Chambers: H.No.3-119, Kalvancha, Shanthi Nagar, Vanasthali Puram, Hyderabad, Pin.500070. Cell: 8919777636.

**IN THE COURT OF THE IV ADDITIONAL SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT L B NAGAR.**
**O S No 690 of 2019**

**BETWEEN:**
G. Komaraiah & others ..... **Plaintiffs**
Vs
Mr Syed Ashfaq ......**Defendant**

**To,**
Mr SYED ASHFAQ S/o Late Syed Hussain,
Age 67 years, Occ: Agriculture.
R/o. H.No. 19-4-368/43, Besides Ajuba Hotel,
Kishan Bagh, Hyderabad.

The plaintiff filed the suit for specific performance of agreement of sale. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the 06th day of March, 2024 at 10-30 AM to answer the claim and further you are here by directed to file on that day written statement of your defense and to produce on the said day all document in your possession or power upon which you base your defense.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence..

Given under my hand and seal of the court this 24th Jan, 2024.

**By order of the court**
**IV Additional Senior Civil Judge, R.R.Dist**
**M. JAIPAL REDDY** Advocate
#12-2-822/1/5, Adj to Chennai silks, Mehdipatnam, Hyd-28
**Ph No: 9246377536**

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే మల్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి, చైర్‌పర్సన్ అనురాధ రామిరెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కమ్మగూడ వార్డుల లో రూ. 4కోట్ల62 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధరాంరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరితధనరాజ్‌గౌడ్, కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అనంతరం సర్వేనెంబర్ 212 పరిధిలో సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలనేదే ప్రభుత్వం ఆలోచన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీల ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని, ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేసామని, వచ్చే నెలలో మరో రెండు అమలు కాబోతున్నట్లు వివరించారు. ప్రజల పాలనలో అధికారులు, కౌన్సిలర్లు సమన్యాయంతో పని చేయాలన్నారు. ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అలాగే తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి, ప్రజలకు అన్ని రంగాల్లో ఈ సమస్యలు తలెత్తకుండా క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో కాలనీలో అభివృద్ధి జరిగేలా ప్రణాళికలు ప్రారంభించి వాటిని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణరెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్తకుర్మా మంగమ్మశివకుమార్, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్లు కోశిక ఐలయ్య, రామావత్ కళ్యాణ్‌నాయక్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్‌రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మేతరి అనురాధదర్శన్, గుండా భాగ్యమ్మధనరాజ్, నారని కవితశేఖర్ గౌడ్, నాయకులు సామ భీమిరెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, శ్యామల, తాటిచెట్టు అశోక్‌గౌడ్, రేవెల్లి యాదగిరి, మోహన్ నాయక్, దేశనాయక్, రాగ్యనాయక్, రాజునాయక్, మోహన్‌నాయక్, వెంకట్రావు, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్, వెంకటేచారి, బాయ్‌ముత్క శ్రీనివాస్, ఎం,భూపతి, శేఖర్‌యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు

**ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రామంతాపూర్ శివాజీ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిందేరు హనుమంత రావు ఆధ్వర్యంలో ప్రధాన రహదారిలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, బన్నాల గీత, శాంతి శేఖర్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, బిఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, బన్నాల ప్రవీణ్, సాయిజెన్ శేఖర్, డా.బి.వి. చారి, సోమిరెడ్డి, బి.కైలాసపతిగౌడ్, గోవర్ధన్‌నాయక్, కాలేరు జైనవీన్, చాంద్‌షా, బిజెపి నేతలు చెల్లోజు ఎల్లాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దేశంలోని యువత తమ నిత్య జీవితంలో శివాజీని ఆదర్శంగా తీసుకుని దేశ సంస్కృతికి గౌరవించాలని, శివాజీ ఆశయాలను ఆచరించాలన్నారు. శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. హిందువుల సమస్యలపై ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు తిందేరు హనుమంతరావు మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహం నుంచి పలు కాలనీ మీదుగా ర్యాలీ నిర్వహించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజుయాదవ్, గౌరవ అధ్యక్షుడు ఓబుల్‌కుమార్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి రాపోలు సాయికుమార్, బిజెపి నాయకులు సోమ శ్రీనివాస్, కొత్తపల్లి రమేష్, కులకర్ణి, జిల్లా శ్రీనివాస్, అరవింద్‌కుమార్, నీలకంఠ, హరీష్, పలువురు బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు



ప్రతిష్టాపనోత్సవాల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ ఆర్‌సిఐ రోడ్డులోని సామల పాపిరెడ్డి గార్డెన్స్ ఆవరణలో నూతనంగా నిర్మించి న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు ఘనంగా జరిగాయి. పూర్వ సరూర్‌నగర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షుడు, బాలాపూర్ గ్రామ మాజీ పోలీస్ పటేల్ సామల రంగారెడ్డి తమిళనాడుకు చెందిన ఆలయ నిర్మాణ నిపుణులచే కృష్ణ శిలలతో ఆంజనేయ స్వామి ఆలయాన్ని నిర్మించారు. అయితే హంపీ పీఠాధిపతి శ్రీ విరూపాక్ష విద్యారణ్యభారతీ మహా స్వామి స్వయంగా విచ్చేసి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అభయాంజనేయ స్వామి, గణపతి, శిఖర, నవగ్రహ, ధ్వజ దేవతల యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రాణ ప్రతిష్టలను పీఠాధిపతి కరకమలములచే జరిపారు. సామల ప్రవీణ్‌రెడ్డి నిర్వహణలో జరిగిన ప్రతిష్టాపనోత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ళ ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, వికారాబాద్ జడ్పీ ఛైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రిటైర్డ్ డిఐజి మల్లారెడ్డి, కర్మన్‌ఘాట్ టెంపుల్ మాజీ ఛైర్మన్ జిట్టా సురేందర్‌రెడ్డి, బడంగ్‌పేట్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డిలతో పాటు వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధుల, నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రతిష్టాపన అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మేరు కులస్థులను రాజకీయంగా గుర్తించాలి



మంత్రి ప్రభాకర్‌ను సన్మానిస్తున్న శ్రీనివాస్ తదితరులు

**మలక్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మేరు కులస్థులను రాజకీయంగా గుర్తించాలని, అదేవిధంగా బిసి డినుండి బిసి ఎ లోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఓబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను పోల్కం శ్రీనివాస్, రాష్ట్ర మేరు యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్, గంగాపురం దశరథ్, గోపాల్‌రెడ్డి, పోల్కం వినయ్‌రాజ్, మునగాల రమేష్ తదితరులు కలిసి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోల్కం శ్రీనివాస్ మాట్లాడుతూ తమ కులాన్ని మేరు (దర్జి టైలర్స్) కులస్థులను గుర్తించాలని తహసీల్దార్ జారీ చేసి సర్టిఫికేట్‌లో కూడా మార్పులు చేసి మేరు కులం అని సర్టిఫికేట్ జారీ చేయాలని, సామాజికంగా, ఆర్థికంగా పురోభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు.

## శిక్షణకు వెళ్లే కానిస్టేబుళ్లు క్రమశిక్షణను అలవర్చుకోవాలి : సిపి తరుణ్ జోషి



అభ్యర్థులకు సూచనలు ఇస్తున్న రాచకొండ పోలీస్ కమీషనర్ తరుణ్‌జోషి

**నేరెడ్‌మెట్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పోలీసు ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు శిక్షణ సమయంలో క్రమశిక్షణ నేర్చుకోని సమర్ధవంతంగా పని చేసేలా తీర్చిదిద్దడమే లక్ష్యమని రాచకొండ పోలీస్ కమీషనర్ డాక్టర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల కోసం అంబర్‌పేట హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని శిక్షణకు వెళ్ళే కానిస్టేబుళ్ళకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు వెళ్ళడం జీవితంలో ఒక చక్కని అవకాశమని, అభ్యర్థులు వివిధ ప్రదేశాలకు వెళ్ళడం జరుగుతుందన్నారు. 9 నెలల కాలంలో నేర్చుకోబోయే అంశాలు, శిక్షణ అనంతరం ఉద్యోగంలో చేరిన తరా్వత తమ బాధ్యత నిర్వహణలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శిక్షణ కేంద్రంలో తమ ప్రతిభ, సత్ప్రవర్తన, క్రమశిక్షణ ద్వారా రాచకొండ పోలీస్ కమీషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసిపి అడ్మిన్ ఇందిర, అదనపు డీసిపి శ్యాంసుందర్, ఏసిపిలు నరేందర్‌గౌడ్, ఇమ్మాన్యుయేల్, సీఏఒ పుష్పరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : చేగూరి వెంకటరమణ

**మలక్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఛాంబర్ ఆఫ్ అగ్రిట్రేడర్స్ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, ఎస్‌జిఎస్ దామోదర్‌లు పేర్కొన్నారు. మలక్‌పేట మార్కెట్ కార్యాలయంలో కొటక్ మహీంద్ర బ్యాంక్, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ కోసం పేదలకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. ఈ శిబిరంలో హమాలీలు, వ్యాపారులు, సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరం 5 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, ఉపాధ్యక్షుడు దుగ్గ జగదీష్, సత్యలింగం, మైల రవికాంత్, ఆంజనేయులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు సక్రమంగా చేపట్టాలి



పనులను పరిశీలిస్తున్న కాలనీవాసులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రోడ్డు నిర్మాణపనులు సరిగా చేపట్టక పోవడంతో ఇబ్బంది విజయపురి కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారుల తీర్పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సరూర్‌నగర్ డివిజన్ విజయపురి కాలనీ రోడ్‌నెంబర్1లో టెలిఫోన్‌కాలనీ నుండి వచ్చే వరదనీరు నిలుస్తుందని, గత ఆరు నెలల క్రితం కాంట్రాక్టర్ సీసీ రోడ్ తవ్వి లెవల్ చూసి వర్షంనీరు నిలవకుండా సీసీ రోడ్ వెయ్యాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని కాలనీ వాసులు తెలిపారు. సీసీ రోడ్ పనులు పెండింగ్‌లో ఉన్నందున కంకర రాళ్ళు తేలడం వలన వివిధ కాలనీల నుండి వచ్చిపోయే, ప్రజలు, వాహన దారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యను దృష్టిలో పెట్టుకొని ఇంజనీర్ విభాగం, సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌ను కలసి కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను వివరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, విజయపురి కాలనీ ఉపాధ్యక్షులు పున్న గణేష్‌నేత, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూధన్‌రావ్, ఎన్ఎస్‌యుఐ శివ, దుర్గా ప్రసాద్, శ్రీరాములు, లక్ష్మారెడ్డి, రఘునందన్‌రెడ్డి, గజం శేంకరయ్య, ఏఈ ప్రశాంతి పాల్గొన్నారు.

## రైతును లాభసాటిగా మార్చడమే లక్ష్యం

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** రైతును లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా, వారి అభ్యున్నతికే ప్రాధాన్యమిస్తూ ముందుకెళ్తున్నామని డీసీసీబీ చైర్మన్, తుర్కయంజాల్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. సహకార సంఘం చైర్మన్‌గా పదవీబాధ్యతలు చేపట్టి నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సత్తయ్యను డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధి కోసం, రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నాలుగేళ్ల కాలంలో బ్యాంక్ టర్నోవర్ రెట్టింపు చేశామన్నారు. నాలుగేళ్లలో డిపాజిట్లు రూ.72.28) కోట్లకు చేర్చామని తెలిపారు. రైతులకు దీర్ఘకాలిక అప్పులు రూ.24.05, బంగారు ఆభరణాలపై అప్పులు రూ.48.26 ఇచ్చామన్నారు. హెచ్‌డీసీసీబీ అప్పుతో తొర్రూరులో 5వేలు మెట్రిక్ టన్నుల (60000 ఎస్ఎఫ్‌టీ) సామర్థ్యం గల రెండు గోడౌన్స్ పూర్తి చేశామన్నారు. 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజీలు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రైతులకు సంఘం తరపున 600 స్ప్రేయర్లు, 10 పవర్ వీడర్లు, రెండు చాఫ్ కట్టర్లు, 802 టార్పాలిన్లు ఇచ్చామనిచెప్పారు. ఎఫ్ఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో వృద్దులకు కంటి పరీక్షలు చేయించి కళ్ళ అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, కుతాడి నర్సింగరావు, వంగేటి లక్ష్మారెడ్డి, చాపల యాదగిరి, కొంద్రు స్వప్న శ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణరెడ్డి, జక్క రాంరెడ్డి, భార్గవి, బ్యాంక్ సీఈవో వై. రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేయర్‌కు వినతి : ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి



గ్రేటర్ కౌన్సిల్ సమవేశంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**మల్కాజ్‌గిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కౌన్సిల్ సమవేశంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో ప్రజా సమస్యలు లేవనెత్తి మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కన్వర్జేషన్ మీటింగ్ పెట్టడం లేదని, బడ్జెట్ శాంక్షనయ్యి ఉండి పనులు చేపట్టలేకపోతున్నామని, ఉదాహరణగా మల్కాజిగిరి నియోజకవర్గంలో 6 యుపిహెచ్‌సి సెంటర్లకు స్థలాలు, గ్రంథాలయ భవనానికి స్థలం కేటాయించలేకపోతున్నారని అన్నారు. సఫిల్‌గూడ లేక్ పైన ఎస్‌టిపివద్ద నీళ్ళను ఎస్‌టిపిలోకి మళ్ళించే ప్రదేశంలో నిలువైన షిల్టును ఎవరు తొలగిస్తారని అనే విషయాలతోపాటు, కాలనీలలో మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సరిపడ లేనప్పుడు మల్టీస్టోర్డ్ బిల్డింగ్‌లకు అనుమతులు ఎలా ఇస్తారన్నారు. స్వచ్ఛభారత్ పారిశుధ్య నిర్వహణకు సరిపడా కార్మికులను కేటాయించడం, కాంట్రాక్టర్లకు బిల్లులచెల్లింపుపై పెద్ద కాంట్రాక్టుకు మాత్రమే బిల్లులు వస్తున్నాయని, చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపులు అన్ని ప్రాంతాలకు సమ న్యాయం చేకూరే విధంగా ఏర్పాటు చేయాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## రోడ్డు సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి : కార్పొరేటర్ శాంతిశేఖర్



కమిషనర్ రోనాల్డ్ రాస్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న కార్పోరేటర్ శాంతి శేఖర్

**నాచారం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** నాచారం నుంచి హబ్సిగూడ చౌరస్తాకు వెళ్లే రోడ్డులో ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న ఐఐసీటీ క్వార్టర్స్‌ను తొలగించి ట్రాఫిక్ సమస్య తొలగించాలని సోమవారం నాచారం కార్పొరేటర్ సాయిజన్ శాంతిశేఖర్ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ప్రధాన రోడ్డులో ఉన్న ఐఐసీటీ క్వార్టర్స్ వల్ల బాటిల్ నెక్ అయ్యిందని దీనికితోడు హబ్సిగూడచౌరస్తావద్ద నాచారం నుంచి ఉప్పల్ వైపుకు వెళ్లేవారికి ఫ్రీలెఫ్ట్ ఏర్పాటు చేయకుండా ఓ బిల్డింగ్ అడ్డుగా ఉందని దీని ఫలితంగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని కమీషనర్‌కు వారు ఫిర్యాదు చేశారు. అందుకు ఆయన వెంటనే స్పందించి సంభందిత అధికారులకు కమీషనర్ సమస్యను పరిష్కరించాలని సూచించినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ఎంఏ నూతన కమిటీ ఎన్నిక



ప్రమాణం చేస్తున్న నూతన కమిటీ

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మానేజ్మెంట్స్ అసోసియేషన్ (టీఆర్ఎస్ఎంఏ) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ నెల 17వ తేదీన గాయత్రీనగర్‌లోని శ్రీకన్వెన్షన్ హాల్లో జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా సిద్దాల బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఐ.గుల్షన్, కోశాధికారి మల్లెల శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూదన్, ప్రధానకార్యదర్శి ఎన్.రమేష్‌రావు, కోశాధికారి పి.రవీందర్‌రెడ్డిల సమక్షంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు బొల్ల శ్రీకాంత్, పల్లె వినయ్‌కుమార్, కేవిఆర్.మూర్తి, వెంకటయ్య చారీ, జూసెఫ్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గూటికి కవితశేఖర్‌గౌడ్



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కవితాశేఖర్‌గౌడ్ తదితరులు

**తుర్కయంజాల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 19వ వార్డు కౌన్సిలర్ నారని కవితాశేఖర్‌గౌడ్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి కోసం పార్టీలో చేరామని, చైర్‌పర్సన్ అనురాధ సహకారంతో ఇప్పటికే తమ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వార్డు పరిధిలో నూతన కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడకూడదన్న ఉద్దేశంతో పార్టీ మారేందుకు సిద్ధపడినట్లు తెలిపారు. ఇకపై మల్‌రెడ్డి సోదరుల నాయకత్వంలో పనిచేస్తామని, వారి ఆదేశాల మేరకు ఇకపై నడుచుకుంటామన్నారు.

## మీర్‌పేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పద్మశ్రీ



ఉత్తర్వులు అందజేస్తున్న డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మీర్‌పేట్ సిర్లాహిల్స్‌కు చెందిన కాట్నే పద్మశ్రీ కృష్ణయాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో మంద మల్లమ్మ చౌరస్తాలోని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా ఆమె నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర భంగా పద్మశ్రీ మాట్లాడు తూ తనను నియమించిన వారికి, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియ జేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఎర్రవెళ్ళి అరుణ పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో వరల్డ్ విజన్ సంస్థ సభ్యులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఎమ్మెల్యేగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయం అన్నారు. చదువుల విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయని అన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదవాలని సూచించారు. పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకొవాలని, రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ సభ్యులు కృష్ణ, విజయ్‌కుమార్, మాల్లోజు రవి,ప్రకాష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే బలాల



అధికారులతో సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** మలక్‌పేట నియోజకవర్గంలో వేగవంతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. రానున్న వేసవికాలం, రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు పేర్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నియోజకవర్గంలో నూతనంగా అభివృద్ధి పనులు చేపట్టడడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పీర్‌సింగ్, ప్రదీప్‌కుమార్, ఖాదర్ మొహినుద్దీన్, షీలారాణి, వెంకన్న, లాయఖ్ అలీ, నాయకులు అబ్రార్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో సమస్యలు పరిష్కారం : డిసి

**ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉప్పల్ సర్కిల్‌లో పలువురు కాలనీ నేతల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. డిసి అంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, రెవెన్యూ తదితర విభాగాలకు చెందిన ఫిర్యాదులు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. రామంతాపూర్ వెంకటసాయినగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, బీరప్ప ఆలయం వద్ద రోడ్డు గుంతలు తొలగించాలని సూచించారు. వీధి కుక్కల బెడద అరికట్టాలని సూచించారు. ఉప్పల్ రాఘవేంద్ర కాలనీలో అక్రమ నిర్మాణాల గురించి కాలనీ నేత రాము యాదవ్ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి స్వామి, డిఇ నిఖిల్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి వెంకటరమణ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



శివాజీకి పుష్పాంజలి ఘటిస్తున్న సబితా ఇంద్రారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ మహారాజ్ 294వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ చందన చెరువుకట్టపై జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్‌రెడ్డి, ఎనుగుల అనిల్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**శివాజీ జయంతి ఉత్సవాల్లో పారిజాత**

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ చౌరస్తా, అల్మాస్‌గూడ, బాలాపూర్ శివాజీ చౌక్ తదితర ప్రాంతాల్లో జరిగిన శివాజీ జయంతి వేడుకలకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై శివాజీకి పుష్పాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, ఎర్ర జైహింద్, బండారి మనోహర్, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, బాల్‌నింగని జంగయ్య, అమృతానాయుడు, చిగిరింత దయాసాగర్‌రెడ్డి, సామ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఛత్రపతి జయంతి నిర్వహించిన బిజెపి నాయకులు**

బిజెపి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లలో శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి, మీర్‌పేట్‌లో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పెండ్యాల నర్సింహా, కోదూరు సోమేశ్వర్, గాజుల మధు, పసునూరి బిక్షపతిచారి, కీసర హరినాథ్‌రెడ్డి, భీంరాజ్, బచ్చనమోని నర్సింహ యాదవ్, బుచ్చి రాములు, యాదగిరి యాదవ్, శ్రవణ్, తుమ్మల రమేష్ తదితరులు శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ఉప్పల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికిం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. జిహెచ్ఎంసికి బడ్జెట్‌లో రూ.1100 కోట్ల నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి, విజయారెడ్డి, స్వర్ణరాజ్, శివమణి, ఎస్ఎన్‌రెడ్డి, జగదీష్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో జిహెచ్ఎంసికి మొదటిసారిగా రూ.1100 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు. మహానగరం అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.